క్లుప్తంగా

మెప్మా ఆర్పీలకు కనీస వేతనం అమలు చేయాలి

భువనగిరి : మెప్మా ఆర్పీలకు జీఓ నంబర్ 60 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఆర్పీలకు కనీస వేతనం రూ. 25వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించడంతో పాటు ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విషయంలో మెప్మా ఆర్పీల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఏఓ జగన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మధు, మెప్మా యూనియన్ నాయకులు వసంత, పరమేశ్వరీ, పద్మ, సురేఖ, చంద్రిక, సుజాత, రమ్య, రేణుక పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

భువనగిరి : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా సమగ్ర శిక్షా ఉద్యోగులలు సీఎం, డిప్యూటీ సీఎంల మాస్కులను ధరించి నిరసన తెలిపారు. సమ్మెకు ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డ్ ఉద్యోగి తాటి కొండ వెంకటరాజయ్య, తెలంగాణ పెన్షనర్స్ ఉద్యోగుల సంఘం నాయకులు రమేష్‌బాబు, బాలరాజు, బాలేశ్వర్, సీపీఎస్ రాష్ట్ర నాయకులు మధుబాబు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర ఉద్యోగుల సంఘం కార్యదర్శి తిరుపతి, నాయకులు నాగార్జున, అరుణ, కృష్ణ పాల్గొన్నారు.

సామల లక్ష్మమ్మకు నివాళి



లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత తల్లి సామల లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందింది. బుధవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, మాజీ సర్పంచులు సామ రవీందర్‌రెడ్డి, పక్కీరు లావణ్య దేవేందర్‌రెడ్డి, పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, పర్నె రజిత మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ రావుల శ్రీదేవిశేఖర్‌రెడ్డి, కాంరెడ్డి, కల్కూరి శ్రీకాంత్, నోముల ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇంద్రియాల గ్రామంలో జరిగిన బుర్రి కృష్ణారెడ్డి సంతాపసభలో పాల్గొని నివాళులర్పించారు. అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్ఎస్ నాయకుడు రెవెల్లి నరేశ్ తల్లి బాయమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్, నోముల మాధవరెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి, గరిసె జంగయ్య, సైదులురెడ్డి, వారాల యాదిరెడ్డి, రెవెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం

మోత్కూరు : మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని.. 30 పడకల ఆస్పత్రి, ఆర్టీసీ బస్ డిపో మంజూరు చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, మలిపెద్ది మల్లారెడ్డి, గుండగోని రామచంద్రు, మందుల సురేష్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, సమ్మయ్య, జనార్దన్, గుండు శ్రీను, నర్సింహ్మా, శేఖరాచారి, గుండు శ్రీరాములు, లెంకల వేణు, బయ్యని రాజు తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

రామన్నపేట : సీపీఐ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం రామన్నపేటలో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26 ప్రతి గ్రామంలో సీపీఐ జెండాలను ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతం, గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, ఐలాపురం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

గుండాల: గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట్ల నరేష్ ఇటీవల మృతిచెందాడు. 2005–06 బ్యాచ్‌కు చెందిన అతడి స్నేహితులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులను కలిసి రూ.26 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అట్ల రంజిత్‌రెడ్డి, పూల వెంకటేష్, శూన్యం శేఖర్, తాళ్లపల్లి చిరంజీవి, నరేష్, కుటుంబ సభ్యులు యాదయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

బైక్ పార్కింగ్ చేసే ముందు రేస్ పెంచి ఆఫ్ చేయాలి

- బైక్ మెకానిక్ బాల్ల శ్రీశైలం సూచన



భువనగిరి: చలికాలంలో బైక్‌లు స్టార్ట్ కాకపోవడం, బ్రేకులు పనిచేయ కపోవడం లాంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యలు తలెత్తకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నాడు బైక్ మెకానిక్ బాల్ల శ్రీశైలం.

- తేమ కారణంగా ఇంజిన్ ఆయిల్ చిక్కగా మారుతుంది. ఇంజన్ ఆయిల్‌ను మార్చుకోవాలి.
- బైక్ పార్కింగ్ చేసే ముందు రేస్ పెంచి ఆఫ్ చేయాలి.
- బ్యాటరీని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.
- రాత్రి సమయంలో మంచు కారణంగా బైక్ ఇంజన్ ఆయిల్ చల్లగా ఉంటుంది. పార్కింగ్ చేసిన తర్వాత దానిని స్టార్ట్ చేయాలంటే చాలా సమయం పడుతుంది.
- శీతాకాలంలో బ్యాటరీ డిశ్చార్జ్ కారణంగా సెల్ఫ్ స్టార్ట్ ప్రారంభించడంలో కొన్నిసార్లు ఇబ్బంది ఉంటుంది. ఉదయాన్నే కిక్‌తో బైక్‌ను స్టార్ట్ చేయాలి. ఇలా చేస్తే బ్యాటరీ కూడా పాడవకుండా ఉంటుంది.
- బ్రేక్ ప్యాడ్‌లు, బ్రేక్ ఫ్లూయిడ్ మొదలైనవాటిని చెక్ చేసుకోవాలి.



బాల్ల శ్రీశైలం

అధిక చలికి జాగ్రత్తలు ఇవీ..

కంప్యూటర్లను జాగ్రత్తగా వినియోగించుకోవాలి

- కంప్యూటర్ టెక్నీషియన్ బుగ్గ బీరయ్య సలహా

యాదగిరిగుట్ట: చలికాలంలో తేమ శాతం ఎక్కువగా ఉండడంతో కంప్యూటర్లు త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. చలికాలంలో కంప్యూటర్లను ఏవిధంగా వినియోగించాలనే దానిపై కంప్యూటర్ టెక్నీషియన్ బుగ్గ బీరయ్య సూచనలు..



- చలి కాలంలో కంప్యూటర్, టీవీలు, సెల్‌ఫోన్లు జాగ్రత్తగా వినియోగించాలి.
- శీతాకాలంలో కంప్యూటర్స్‌ను రెగ్యులర్‌గా వాడడం కాని, గది ఉష్ణోగ్రతకు దగ్గర్లో ఉండే ప్రదేశాల్లో ఉంచడం మంచిది.
- ఎలక్ట్రానిక్ పరికరాలు అతి వేడికి, అతి చల్లదనానికి ప్రమాదకరంగా మారుతాయి. అతి వేడితో, అతి చల్లదనం కారణంగా మదర్ బోర్డులోని కాంపోనెంట్స్ ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ వర్కింగ్ ప్రాసెస్ ప్రాపర్‌గా ఉండదు.
- అతి చల్లదనంతో ప్రధానంగా ఎలక్ట్రానిక్ పరికరాలు ఇంటర్నల్ కాంపోనెంట్స్ వర్కింగ్ కండిషన్ కోల్పోతాయి. మదర్ బోర్డులో ఉండే డేటా పోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది.



బుగ్గ బీరయ్య

ఆదమరిస్తే.. అంతే సంగతులు

- లింగరాజుపల్లికి వెళ్లేందుకు చెరువు కట్టపై నుంచి ఉన్న మట్టిరోడ్డే దిక్కు
- ఓ వైపు చెరువు..మరో వైపు వ్యవసాయ బావులు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



లింగరాజుపల్లికి వెళ్లే మట్టి రోడ్డు

ఆత్మకూరు(ఎం): మండలంలోని లింగరాజుపల్లి గ్రామానికి వెళ్లేందుకు ఇప్పటికీ సరైనా రోడ్డు మార్గం లేని పరిస్థితి నెలకొంది. వలిగొండ–తొర్రూరు రోడ్డు నుంచి ఒక కిలో మీటరు దూరంలో లింగరాజుపల్లి గ్రామం ఉంటుంది. ఈ గ్రామానికి వెళ్లేందుకు చెరువు కట్టపై నుంచి ఉన్న మట్టిరోడ్డే దిక్కు. ఉన్న మట్టి రోడ్డు కూడా సరిగా లేకపోవడం పక్కనే చెరువు..వ్యవసాయబావులు ఉండడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గ్రామస్తులు ప్ర యాణం చేస్తున్నారు. వివిధ పనుల నిమిత్తం వలి గొండ మండల కేంద్రానికి రావడానికి గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో రోడ్డంతా బురదమయంగా మారి పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని పలువురు వాపోతున్నారు.

అడుగు అడుగునా గుంతలే..

చెరువు కట్ట చిన్నదిగా ఉండి కట్టపై అడుగుకో గుంత పడి ప్రమాదకరంగా ఉన్న ఈ రోడ్డుపై పట్టపగలు వెళ్లాలంటేనే చుక్కలు కనిపించే పరిస్థితులున్నాయి. ఈ రోడ్డుపై ఇక రాత్రిపూట వెళ్లామంటే ప్రజలు జంకుతున్నారు. కట్టకు ఇరువైపుల చెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనం కన్పించకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. స్కూల్ బస్సులు చెరువు కట్ట మీదనుంచే వలిగొండ మండల కేంద్రానికి వెళ్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతూ పిల్లలను పాఠశాలలకు పంపిచాల్సిన పరిస్థితి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రమాదాలు చోటు చేసుకుని అనేక మంది క్షతగ్రాతులైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు మారుతున్న సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని.. ఎన్నో సార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న సమస్యను పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా రోడ్డు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

సరైన రోడ్డు మార్గం లేదు



వలిగొండ–తొర్రూరు రోడ్డు నుంచి మా గ్రామానికి వెళ్లేందుకు ఇప్పటికీ సరైనా రోడ్డు మార్గం లేదు. ఒక వైపు చెరువు..మరో వైపు వ్యవసాయ బావులు ఉ న్న రోడ్డుపై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.

– కావటి స్వామి, గ్రామస్తుడు

ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామానికి వెళ్లేందుకు చిన్నగా ఉన్న చెరువు కట్ట మీద నుంచే వెళ్లాలి. ఏ మాత్రం అశ్రద్ధతో ఉన్న చెరువులో గాని వ్యవసాయ బావిలో గాని పడే ప్రమాదం ఉంది. సరైన రోడ్డు మార్గం లేక ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నో సార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న సమస్యను పట్టించుకోవడం లేదు.

–అంబోజు సత్యరాములు. ట్రాక్టర్ డ్రైవర్

సమస్య పరిష్కరించాలి



గ్రామానికి వెళ్లేందుకు ఉన్న మట్టి రోడ్డంతా వంకలు తిరిగి ఉంది. వ్యవసాయబావులు, చెరువులు ఉన్నప్పటికీ రోడ్డు స్టేట్‌గా వేసినట్లయితే ప్రమాదం నుంచి తప్పించొచ్చు. సంబంధిత అధికారులు ప్రతిపాదనలు పంపించి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాం

– దుర్గం యాదమల్లు, గ్రామస్తుడు

కుక్కలు, కోతుల బెడదను అరికట్టాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

యాదగిరిగుట్ట: కుక్కలు, కోతుల బెడదను అరికట్టాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కుక్కలు, కోతులు నిత్యం విద్యార్థులు, వృద్ధులపై దాడులు చేయడమే కాకుండా.. ఇళ్లలోకి చొరబడుతున్నాయన్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకుని కోతులను, కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు క్లెం కృష్ణ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, కార్యవర్గ సభ్యులు గోరేటి రాములు, పేరబోయిన బంగారు, రాయగిరి బాలకిషన్, గోపగాని రాజు, మా టూరి మల్లయ్య, నర్సింహ పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి



పరామర్శిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వలిగొండ : మండలంలోని లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థులపై దాడికి పాల్పడిన ప్రిన్సిపాల్ పై వెంటనే చర్య తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొట్టడంతో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని వర్కట్‌పల్లికి చెందిన గోగు అఖిలను బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాయపడిన విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ మాట్లాడుతూ బాధ్యులపై చర్య తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, సాయికుమార్, బూడిద సాయి చరణ్, వంశీ పాల్గొన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

ఆలేరురూరల్ : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఉపాధి కూలీలను పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చౌడబోయిన కనకయ్య, శ్రీనివాస్‌రాజు, పరుశరాములు, రవి, ప్రవీణ్, జానమ్మ, యాదయ్య, స్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెక్క వెంకటేష్

రఘునాథపురంలో బ్యాంకు ఏర్పాటుకు కృషి



ఏజీఎంకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురంలో బ్యాంకు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హైదరాబాద్ ఆర్‌బీఐ ఏజీఎం లక్ష్మీశ్రావ్య అన్నారు. మండలంలోని రఘునాథపురం గ్రామంలో బుధవారం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌పర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ ఆర్థికంగా ఎదగాలంటే తమకు వస్తున్న ఆదాయం నుంచి పొదుపు చేసుకోవటం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రైవేట్ వ్యక్తులను, సంస్థలను నమ్మి మోసపోవద్దన్నారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్‌డీఎం శివరామకృష్ణ మాట్లాడుతూ బ్యాంకు ఖాతా లేకుంటే జరిగే నష్టాలను గురించి వివరిస్తూ..బ్యాంకులో ఖాతా తెరవడంలో కలిగే ప్రయోజనాలు, రుణాలు, సాధారణ భద్రత పథకాలు ఖాతాదారుడికి లభిస్తాయన్నారు. 18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ భద్రత పథకాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, మాజీ ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య గౌడ్, యాదగిరిగుట్ట కెనరా బ్యాంకు మేనేజర్, తుర్కపల్లి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నోడల్ ఆఫీసర్ సతీష్, సెంట్రల్ బ్యాంకు మేనేజర్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌పర్మేషన్ సంస్థ జిల్లా కోఆర్డీనేటర్ శ్రీనివాస్, కౌన్సిలర్స్ నాగరాజు, నవీన్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కు అందజేస్తున్న పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు చైర్మన్ తడక రమేశ్ అన్నారు. పట్టణ కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు, బ్యాంకు ఖాతాదారుడైన కుడికాల వెంకటేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడికి న్యూ ఇండియా బీమా పథకం కింద మంజూరైన రూ.1,25,000ల చెక్కును బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సీత శ్రీనివాస్, వైస్‌చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలే హరిశంకర్, సూరెపల్లి రమేశ్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కె. ఎల్లస్వామి, మక్తాల నర్సింహ, బిట్టు భాస్కర్, సీనియర్ మేనేజర్ ఆర్. మధుసూధన్, మేనేజర్ రచ్చ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ఆత్మకూరు(ఎం): తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ చైర్మన్ గుర్రం లావణ్యనరసింహ అన్నారు. మండలంలోని పల్లెర్ల గ్రామంలో తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుర్రం తరుణ్ కుమార్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డి గ్రీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తామన్నారు. మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి విద్యార్థులకు షూస్ ఇప్పించడానికి రూ. 15వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు నాయక్, సూపరింటెంట్ ఎ. లోకేశ్వర్‌రెడ్డి, ఇంచార్జీ హెచ్‌ఎం వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాం అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 7వవార్డులోని సాయినగర్‌లో అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు బుధవారం యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గుండు మధు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అంజలి, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుల నియామకం

గుండాల: గుండాల మండలం నూనెగూడెం గ్రామానికి చెందిన మద్దెపురం రాజు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చౌటుప్పల్‌లో బుధవారం నిర్వహించిన సీపీఎం జిల్లా మూడో మహాసభలో ఆయనను ఎన్నుకున్నారు.

వలిగొండ : సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా మద్దెల రాజయ్య ఎన్నికయ్యాడు. చౌటుప్పల్ లో నిర్వహించిన సీపీఎం మహాసభలో ఆయనను జిల్లా కమిటీ సభ్యుడిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణానికి చెందిన ఎంఏ ఇక్బాల్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. చౌటుప్పల్‌లో బుధవారం నిర్వహించిన సీపీఎం జిల్లా మూడో మహాసభలో ఆయనను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు మొరిగాడి రమేష్, మల్లేశం, బాలరాజు, గణేష్, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం

చౌటుప్పల్ రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు ఆరు గ్యారంటీలను అమలు చేయలేక ప్రజలను తప్పుదోవ పట్టించడానికి సీఎం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మోటకొండూర్ : ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు



ఆత్మకూరు(ఎం) : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

మోటకొండూర్: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చాగంటి అన్నారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఇందిరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి, ఉపాధ్యాక్షులు పాలడుగు సుధాకర్, పొట్ట యాదమ్మ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి అంజనేయులు, మండల కన్వీనర్ వడ్డెబోయిన మహేందర్, చెరుకు అనిల్, కొల్లూరి సుధాకర్, గోసంగి పరమేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

ధర్నాకు వెళ్తున్న కార్మికులను అరెస్టు చేయడం సరికాదు

ఆత్మకూరు(ఎం): తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న కార్మికులను అరెస్టు చేయడం సరికాదని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు నోముల స్వామి, మండల అధ్యక్షుడు కూరెల్ల కిష్టయ్య అన్నారు. ధర్నాకు వెళ్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను పోలీసులు అరెస్టు చేసినందుకు నిరసనగా బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్, లలిత, కిష్టయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్ష



ఆమరణ నిరాహార దీక్షలో కూర్చున్న నరేందర్

భువనగిరి: పేద, మధ్య తరగతి ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజు బుధవారం కొనసాగింది. దీక్ష రెండు రోజులుగా కొనసాగడంతో ఆయన ఆరోగ్యం క్షీణించింది. దీంతో వైద్యులు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. పేదలకు ఉచిత విద్య, వైద్య, ఉపాధి, భూమి, ఇల్లు ఇచ్చే వరకూ తన దీక్ష కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా నాయకులు శాంతికుమార్, లింగస్వామి, శివ, శ్రీకాంత్, సాయి, నరేందర్, స్వామి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

పశువుల అపహరణ

వలిగొండ: పశువుల దొడ్డిలో కట్టేసిన పశువులను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఈ ఘటన వలిగొండ మండలంలోని నర్సాపురంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపురం గ్రామానికి చెందిన కావాటి రాజలింగయ్య తన ఆవు, గేదె, రెండు దూడలను ఆదివారం సాయంత్రం దొడ్డిలో కట్టేసి ఇంటికి వచ్చాడు. సోమవారం ఉదయం వెళ్లి చూడగా దొడ్డిలో కట్టేసిన పశువులు కనిపించలేదు. ఎంత వెతికినా పశువులు కనిపించకపోవడంతో బుధవారం బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ తెలిపారు.

మండల కమిటీ ఎన్నిక

రాజాపేట: తెలంగాణ ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) మండల కమిటీని బుధవారం స్థానికంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా నెమిల భరత్‌కుమార్, అధ్యక్షుడిగా దుడుక జానయ్య, ఉపాధ్యక్షుడిగా మాలోతు నారాయణ, ప్రధాన కార్యదర్శిగా పున్న సత్యానంద్, కోశాధికారిగా బాలరాజు, కార్యదర్శి భూక్యా ప్రకాష్, మహిళా కార్యదర్శి స్వరూపను ఎన్నుకున్నారు. కమిటీకి పలువురు అభినందనలు తెలియజేశారు.

బ్రాహ్మణ మహా సభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

భువనగిరి : ఈ నెల 29న హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో నిర్వహించనున్న బ్రాహ్మణ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా బ్రాహ్మణుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారం రమేష్, రామేశ్వర్‌రావు అన్నారు. బుధవారం సమ్మేళానికి సంబంధించిన పోస్టర్‌ను స్థానిక పచ్చల కట్టసోమేశ్వరాలయంలో ఆవిష్కరించారు. జిల్లాలోని బ్రాహ్మణులు మహాసభ సమ్మేళానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విశ్వేశ్వర్‌రావు, కప్పగంతుల నాగరాజు, భవానీ ప్రసాద్ పలువురు ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

20న రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం

మోత్కూరు : మోత్కూరు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఈ నెల 20న రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం కార్యదర్శి ఆకవరం వల్లభాయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోత్కూరు యూనిట్ పరిధిలోని ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు, మోత్కూరు మండలాల పరిధిలోని సర్వీస్ పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ హాజరు కావాలని కోరారు.సమావేశంలో 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 14 మంది పెన్షనర్లకు సన్మానించనున్నట్లు పేర్కొన్నారు.

గ్రంథాలయాలను ఆధునీకరిస్తాం



మాట్లాడుతున్న అవేస్ రహమాన్ చిస్తీ

బొమ్మలరామారం : గ్రంథాలయాలను ఆధునీకరిస్తామని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అవేస్ రహమాన్ చిస్తీ అన్నారు. బుధవారం బొమ్మలరామారం మండల కేంద్రంలోని ఉన్న గ్రంథాలయాన్ని సందర్శించి మాట్లాడారు. అన్ని రకాల పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను, ఫర్నీచర్, దినపత్రికలు మౌలిక వసతులు ప్రతి గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ వైస్ చైర్మన్ రాజేష్, గ్రంథాలయ కార్యదర్శి సుధీర్, అధికారి రుగోధర్, మల్లేశం, రామిడి జంగారెడ్డి, రామస్వామి, మహేష్, శ్రీహరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ జన సమితి ప్లీనరీని విజయవంతం చేయాలి

రామన్నపేట : చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఈ నెల 20న నిర్వహించనున్న తెలంగాణ జన సమితి జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ నకిరేకంటి అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లీనరీకి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరై పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేస్తారన్నారు.

వైభవంగా శత రుద్రాభిషేకం

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శివాలయంలో బుధవారం పాలకుర్తి సీతారాంశర్మ కుమారుడు పాలకుర్తి గణేష్ శర్మ ఆధ్వర్యంలో శత రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరి రావు, పాలకుర్తి సీతారామ శర్మ, వెంకటాచారి, ఆలయ చైర్మన్ నారబోయిన వెంకటేశం, అనంచారి ,మాధవరెడ్డి సోమన్న పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న అర్చకులు